


2లో

## వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే



# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

బుధవారం 10 డిసెంబర్ 2025 | పేజీలు : 10



# చోరీలకు అడ్డాగా... నర్సాపూర్ ప్రయాణ ప్రాంగణం

4లో



4లో

### కాంగ్రెస్‌ని నమ్మి మోసపోకండి

# 6గ్యారంటీల పేరుతో అన్ని అబద్ధాలే

### ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు



## తక్కువ ఓట్ల నియోజకవర్గాల్లో, దంతపల్లి గ్రామంలో ఉత్కంఠ భరితమైన పోటీ,

### ఇరు వర్గాలు బలబలాలు సమానంగా ఉండడంతో పోటీ రసవత్తరం,,,,

### బిజెపి నాయకుడు పోటీలో కత్తెర గుర్తుతో ముమ్మారు ప్రచారం ముమ్మర ప్రచారం

**రామాయంపేట ప్రజా జ్యోతి డిసెంబర్ 9** రామయంపేట మండలంలో ప్రారంభమైన పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో 16 సర్పంచ్ నియోజకవర్గాల్లో పోటాపోటీ కొనసాగుతుంది అభ్యర్థులు తమ సత్తా ఉపయోగించి ప్రచారం చేస్తున్నారు ఇందులో విశేషమేమంటే తక్కువ ఓట్లు ఉన్న నియోజకవర్గాల్లో పోటీ అద్భుతంగా కొనసాగుతున్నది ఇందులో భాగంగా రామాయమ పేట మండలంలోని దత్తపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు మధ్య తీవ్రతరమైన ప్రచార కార్యక్రమం కొనసాగింది కాంగ్రెస్ అభ్యర్థి బాబు పోటీగా ఉన్న జిల్లా బిజెపి నాయకుడు మస్కూరి బాలరాజ్ తన కార్యకర్తలతో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు 320 ఇద్దరు అభ్యర్థుల మధ్య సమానమైన పోటీలు జరగడంతో ఎవరు విజేతలవుతారో రెబల్గా మారతారు అర్థం కాని పరిస్థితుల్లో ఇద్దరు అభ్యర్థులు తల పట్టుకుంటున్నారు బిజెపి అభ్యర్థి మస్కూరి బాలరాజు తన శాయశక్తులప్రచారం నిర్వహిస్తున్నారు

## బాచేపల్లి గ్రామంలో దొంగతనం.. ముస్క్ ధరించిన దొంగలు. ఎస్. ఐ. రవి గౌడ్..





**కల్హే ర్ 9.డిసెంబర్. ప్రజా జ్యోతి** కల్హే ర్. మండల సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్. పోలీస్ స్టేషన్ పరిధిలోని బాచేపల్లి గ్రామంలో రాత్రి జరిగిన దొంగతనం కలకలం రేపింది. ఒక తులం బంగారం 24 వెండి. మరి నగదు పోయినట్లు పోలీసులు ఫిర్యాదులో బాధితురాలు తెలిపారు వచ్చిన దొంగలు మాస్కులు ధరించి ఉన్నారని.. బంజే వీర్షెటీ కి చెందిన ద్విచక్ర వాహనాన్ని దొంగలు ఎత్తుకెళ్లడం కూడా జరిగింది. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్ మాట్లాడుతూ నిందితులను గుర్తించి వెంటనే పట్టుకుంటామని దొంగలు దొంగతనం చేస్తున్న సిసి ఫుటేజీ విడుదల చేసినట్లు ఆయన తెలిపారు ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఊర్లో సంచరిస్తున్న వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగలరని ఎస్సై తెలిపారు.

# వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే



### స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) వృద్ధాప్యంలో బాధపడుతున్న తల్లిదండ్రులను పోషించే పూర్తి బాధ్యత వారి పిల్లలదేనని స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవన్లో క్లబ్ అధ్యక్షుడు రాఘవేందర్ రావు అధ్యక్షతన లయన్స్ క్లబ్ ఆఫ్ నర్సాపూర్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్'కి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, లయన్ 320డి జిల్లా గవర్నర్ అమర్నాథరావు, గౌరవ అతిథులు, ఓబుల్ రెడ్డి, పి రామకృష్ణారెడ్డి, రామయంపేట మాజీ ఎమ్మెల్యే పిట్టల రెడ్డి, వాసుదేవరావు, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిలతో స్థానిక ఎమ్మెల్యే హాజరయ్యి మాట్లాడారు.. వయసు మీద పడిన తల్లిదండ్రులకు తమ వృద్ధాప్య దశలో కన్న పిల్లల మధ్య సంతోషంగా ఎక్కువ కాలం జీవించాలని కోరిక వారిలో ఉంటుందని అన్నారు. కన్నవారి పట్ల నిర్లక్ష్యం వహిస్తే, వారు అనుభవిస్తున్న తల్లిదండ్రుల ఆస్తిని 2007 చట్టం ప్రకారం జప్తు చేసుకునేందుకు వీలు ఉంటుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. తల్లిదండ్రుల పట్ల చిన్నచూపు వద్దని, ప్రేమానురాగాలతో కలిసి మెలిసి ఉండాలని హితవు పలికారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ గత 24 సంవత్సరాలుగా పేదవారికి ఎన్నో రకాల సేవలు అందించడం జరిగిందని, ఇక ముందు కూడా క్లబ్ నుండి హెల్త్ కేర్, కంటి చూపు శిబిరం వంటి కార్యక్రమాలు జరుగుతాయని ఆమె స్పష్టంగా చెప్పారు. అనంతరం సీనియర్ సిటిజన్స్'ను ఘనంగా శాలువాతో సన్మానించి మెమొంటోలను అందించడం జరిగింది. కార్యక్రమంలో లయన్స్ జోన్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, లయన్స్ కార్యదర్శి అశోక్ కుమార్, కోశాధికారి వెంకటస్వామి గౌడ్, ఎల్లంకి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అశోక్, సీనియర్ సిటిజన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ఏర్పాట్లపై ఆర్డీవో జయ చంద్రారెడ్డి సమీక్ష



**వెల్దుర్తి ప్రజా జ్యోతి డిసెంబర్ 9** పంచాయితీ ఎన్నికల్లో ప్రతి పౌరుడు రాజ్యాంగబద్ధంగా పొందిన ఓటు హక్కును వినియోగించుకోవాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ, నామినేషన్ల ఉపసంహరణ కేంద్రాలను మరియు అభ్యర్థుల గుర్తులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పడే నాయకులను ఎంచుకోవడం ప్రజల బాధ్యత అని పేర్కొన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, మద్యం%-%డబ్బు పంపిణీ వంటి అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్న ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ కల్పించి అవాంఛనీయ చర్యలను అరికట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ల గడువు ముగిసిన నేపథ్యంలో అభ్యర్థుల గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ల ముద్రణ వంటి చర్యలు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా జరిగేలా చూడాలని ఆర్డీవో సూచించారు. సింగిల్ నామినేషన్లు వచ్చిన గ్రామాల్లో అండర్‌టేకింగ్ తీసుకోవాలని, సర్పంచ్ పదవుల కోసం వేలంపాటలు ఎక్కడా జరగకుండా కఠినంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఉమాదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ లో భారీ చేరికలు

జహీరాబాద్, డిసెంబర్ 09( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ మండల కేంద్ర పరిధిలో గల ఝరసంఘం కి చెందిన బేడా బుడగ సంఘం నాయకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లో భారీ సంఖ్యలో నాయకులు గోపాల్, శ్రీను ఆధ్వర్యంలో శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు సమక్షంలో చేరడం జరిగింది. వారికి గులాబీ కండువాలతో స్వాగతం ఎమ్మెల్యే స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేరిన నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి వినోద బాల్ రాజ్ గారిని అధిక మెజారిటీ తో గెలిపించాలని, ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని అన్నారు.

## మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాల వారు ఘనంగా సన్మానించిన

## నూతనంగా ఎన్నికై న పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్




జహీరాబాద్, డిసెంబర్ 09( ప్రజా జ్యోతి న్యూస్ ) నూతనంగా ఎన్నికైనటువంటి పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్ కి శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాల తరఫున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి భవన ఆవరణలో నడుపుతున్న పాఠశాల ఎంతో మంచి పేరు ఉందని ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థితికి వెళ్లడం జరిగిందని అలాగే ప్రస్తుతం విద్యనభ్యా సిస్తున్న విద్యార్థులు తమ లక్ష్యాలను అనుగుణంగా చదువుకోవాలని సూచించారు. అలాగే పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి నాకు ఘనంగా సన్మా నించడం ఎంతో సంతోషకరమని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం వెంకటయ్య ఉపాధ్యా యులు మధు శివశంకర్ సర్పించు అరుణ నాగలక్ష్మి మాణిక్యమ్మ సువర్ణ రాజేశ్వరి అలాగే పద్మశాలి సంఘం సభ్యులు గడ్డం పాండు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధి

## మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్





### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 09 :** తెలంగాణ ఇచ్చిన దేవత ఏఐసిసి అధినేత్రి సోనియా గాంధి అని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ అన్నారు. మంగళవారం డిసెంబర్ 9 సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించు కొని మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్ ఆధ్వర్యంలో ఆమె జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం చంద్రపాల్ మాట్లాడుతూ 12 వందల మంది అమరవీరుల ఆత్మ బలిదానాలను గుర్తించి చలించిపోయి సోనియమ్మ తెలంగాణ ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కనుమరుగు అవుతుందని తెలిసినప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషిచేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ అన్నారు. నెహ్రూ మొదలుకొని సోనియా గాంది వరకు దేశానికి ఎంతో సేవ చేశారన్నారు. వారిది త్యాగాల కుటుంబం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ రాగి అశోక్. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్, మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు లక్ష్మి నారాయణ.మంగ కృష్ణ గౌడ్, మంగ రమేష్ గౌడ్,బట్టి సులోచన, కాంగ్రెస్ నాయకులు స్వరూప, హరిత, జ్యోతి, గోదాల సాయి,ఉమర్, గోదాల కృష్ణ, లాలు, మన్సూర్, గాడి రమేష్, దేవుల నాయక్, ప్రవీణ్ కుమార్, అమర్, మజాబిన్, చింతల శీను. పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న వెంకు గారి ఉమా రాణి సంజీవరెడ్డి

### లేడీస్ పర్స్ గుర్తుకు బ్రహ్మారథం పడుతున్న ప్రజలు, గెలుపు ఖాయం అంటున్న ఓటర్ లు,,

,,, ప్రజా జ్యోతి ఉమా రాణి రామయంపేట్ డిసెంబర్ 9 రామాయంపేట మండలంలో ప్రారంభమైన సర్పంచ్ ఎన్నికల్లో కొన్ని సర్పంచ్ నియోజకవర్గాల్లో పోటా పోటీల మధ్య కొన్ని విజయాలు సాధ్యం అంటున్న నియోజకవర్గాల్లో అభ్యర్థుల స్వతహా గుణగణాలతో పాటు ప్రశాంత వాతావరణంలో ప్రచారం చేసుకుంటున్నా ప్రజల నాడి ఒకవైపు మరలిపోవడంతో కొందరి విజయాలు నల్లేరుపై నడకల కొనసాగుతున్నాయి మండలంలోని ఆర్ వెంకటాపూర్ అధిక మొత్తంలో రెడ్డిల ప్రాబల్యం ఉండడంతో



ఓసి జనరల్ మహిళ రావడంతో రెడ్డి వర్గాల మధ్య పోటీ ఉత్కంఠ రేపుతున్నది ఎంతో అనుభవమున్న వెంకు గారి శ్రీధర్ రెడ్డి సతీమణి ఒకవైపు అలాగే వారి దాయాదులైన ఉమారాణి సంజీవరెడ్డి మరోవైపు పోటీలో ఉండడంతో పోటీ రసవత్తరంగా కొనసాగుతున్నది కానీ గ్రామంలో ఏడుగురు అభ్యర్థులు రంగంలో ఉన్న పెంకుగాడి ఉమారాణి సంజీవరెడ్డికి ఓటర్లు బాసటగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు స్వచ్ఛందంగానే వారికి ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు మంగళ్ గ్రామంలో ఉమారాణి సంజీవరెడ్డి ప్రచారం నిర్వహించగా ఓటర్లు ఓట్లు వేస్తామని బాసటగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు

# గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోరులు ద్విముఖ. త్రిముఖ పోటీలు ఎక్కువ. . సర్పంచ్ అభ్యర్థులు 48. వార్డ్ సభ్యులు 306

**కల్వ ర్. 9. డిసెంబర్ ప్రజా జ్యోతి..** .కల్వ ర్ మండల కేంద్రంలోని 15 గ్రామపంచాయతీలో గాను 14 గ్రామపంచాయతీలలో త్రిముఖం పోటీ నెలకొన్నట్లు అభ్యర్థులు తమ తమ ఓటర్లను ఆకర్షించడానికి యుక్త యుక్త ప్రయుక్తాలు ప్రయోగాలు ఉపయోగిస్తున్నారు. నామినేషన్ గడవు చివరిరోజు.. కల్వ ర్. మండలంలోని జమ్లా తాండకు గ్రామ పంచాయతీకి చెందిన కొడవత్ గోవింద్ నాయక్ ఏకీగ్రహంగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. జామ్లా తాండకు చెందిన ఆరుగురు వార్డ్ సభ్యులు ఏకీగ్రేవంగా ఎన్నికయ్యారు. 14 గ్రామపంచాయతీలో గాను 48 మంది అభ్యర్థులు సర్పంచి పోరు లో ఉన్నారు. 123 వార్డు సభ్యులుగాను 306. అభ్యర్థులు పోటీలో ఉన్నారు.. ఏదేమైనప్పటికీ రాజకీయాల సందడి వాతావరణం నెలకొంది ఓటర్లు మహాశయాలకు అందరి ఆశల పల్లకిలో ఊహకు అందని ద్రాక్షల ఆశలకు ఉన్నారు.

# చోరీలకు అడ్డాగా.. నర్సాపూర్ ప్రయాణ ప్రాంగణం

- 8 నెలల క్రితం 13, 500 విలువైన చరవాణి
- 8 నెలల తర్వాత 14,500 విలువైన చరవాణి
- ఆర్టీసీ నిర్వాహకులు, నిఘా వ్యవస్థ లోపంతో
- బాధితుడు గిన్నేటి నాగేష్ లబోదిబో.........!

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**

నగదు దొంగిలిస్తే కేసు... ప్రయాణికుడి భద్రతను దొంగిలిస్తే ఎవరిది బాధ్యత? ఈ ప్రశ్న ఇప్పుడు నర్సాపూర్ బస్టాండ్‌లో తమ చిన్నపాటి ఆస్తులను కోల్పోతున్న అమాయక ప్రయాణికులను వెంటాడుతోంది. మొబైల్ ఫోన్ చోరీ ఘటనలు నిత్యకృత్యంగా మారుతున్నా, ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం అధికారులు కళ్లు మూసుకుని కూర్చున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం నర్సాపూర్ బస్టాండ్‌లో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. పట్టణానికి చెందిన బాధితుడు గిన్నేటి నాగేష్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి అత్తగారి ఊరైన మన్నేవారి జలాల్పూర్ వెళ్లేందుకు బస్సు కోసం ఎదురుచూస్తున్నారు. బస్సు రాగానే ఎక్కే తొందరలో ఉండగా, ఇదే అదనుగా భావించిన గుర్తు తెలియని దొంగలు, నాగేష్ గౌడ్ పై జేబులో ఉన్న సుమారు 14,500 విలువైన మొబైల్ ఫోన్‌ను చాకచక్యంగా అపహరించారు. బస్సులో ఎక్కిన తర్వాత ఫోన్ కనిపించకపోవడంతో బాధితుడు లబోదిబోమన్నాడు.

**ఎనిమిది నెలల్లో రెండోసారి చోరీ**

ఇదే బాధితుడు ఎనిమిది నెలల క్రితం, ఇదే నర్సాపూర్ ప్రయాణ ప్రాంగణంలో 13,500 విలువైన మొబైల్ ఫోన్ చోరీకి గురైంది. ఒకే వ్యక్తికి, ఒకే ప్రాంతంలో, ఎనిమిది నెలల వ్యవధిలో రెండుసార్లు చోరీ జరగడం ఆర్టీసీ నిర్వాహకులు, ప్రాంగణంలోని నిఘా వ్యవస్థ ఎంత బలహీనంగా ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వేల రూపాయల విలువైన ప్రయాణికుల ఆస్తులకు భద్రత కల్పించలేని ఈ బస్టాండ్ ప్రాంగణం ప్రయాణికుల దోపిడీకి అడ్డాగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రయాణ ప్రాంగణంలోని సీసీ కెమెరాలు కేవలం అలంకారప్రాయంగా మారాయా..? లేక అవి పనిచేసినా వాటిని పర్యవేక్షించే సిబ్బంది లేరా..? చోరీ జరిగిన తర్వాత కేవలం ఫిర్యాదులు తీసుకుని చేతులు దులుపుకునే ధోరణి మారాలి. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు మరియు నర్సాపూర్ బస్టాండ్ నిర్వాహకులు తక్షణమే స్పందించి, ప్రాంగణంలో పటిష్టమైన సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి, అపరిచితుల సంచారంపై ప్రత్యేక దృష్టి సారించాలి. లేదంటే, వారి నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించాల్సింది మళ్లీ అమాయక ప్రయాణికులే అవుతారు. నర్సాపూర్ బస్టాండ్ ప్రాంగణంలో 'ప్రతిష్ట, భద్రత' రెండూ దొంగల పాలవుతున్నాయని చెప్పడానికి ఈ ఘటనలే నిదర్శనం..! ఉన్నతాధికారులు, ప్రాంగణం నిర్వాహకులు ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృత్తం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు వేడుకుంటున్నారు.

# కాంగ్రెస్ ని నమ్మి మోసపోకండి

## 6 గ్యారంటీల పేరుతో అన్ని మోసలే అన్ని అబద్దాలే



**ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు**

జహీరాబాద్, డిసెంబర్ 09( ప్రజా జ్యోతి న్యూస్ )సర్పంచ్ ఎలక్షన్ సందర్భంగా ఝరసంఘం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి వినోద ం బాల్ రాజ్ వార్డ్ మెంబర్ ల తరపున ప్రచారం నిర్వ హించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నప్పుడు గ్రామాలకు చాలా అభివృద్ధి పథకాలు అందించారు. వీటిల్లో ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుబంధు రైతు బీమా మరియు ఎరువులు అందించడం, రైతులు పండించిన వడ్లు కొనుక్కోవడం వంటివి చేశారు. అలాగే గ్రామాల్లో పచ్చ దనాన్ని పెంచుతూ ఇతర అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేశారు. రోడ్లు నీళ్లు ప్రజలకు సమస్యలను పరిష్కరించారు. అలాగే ముందుచూపుతో ఇప్పుడు జరుగుతున్న సర్పంచ్ ఎలక్షన్లో మన పార్టీ అభ్యర్థి అయి నటువంటి వాళ్లను గెలిపించాలని వాళ్ల వల్ల గ్రామాల అభివృద్ధి జరుగుతుంది అని వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఏలాంటి అభివృద్ధి అయినా కేసీఆర్ తోనే సాధ్యమని అన్నారు. ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించండి సరైన అభ్యర్థిని ఎన్నుకోండి మన గ్రామ అభివృద్ధి మనకు ముఖ్యం అని వ్యాఖ్యానించారు.